# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 499 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.26.10.2025 పేజీలు : 6 వెల : రూ.4



ప్రజలకు శుభవార్త

మీరు బంగారాన్ని తాకట్టు పెట్టి విడిపించుకోలేక పోతున్నారా

మా ద్వారా విడిపించి మార్కెట్ ధరకు కొని మిగిలిన డబ్బులు తక్షణమే ఇవ్వబడును

ఫోన్ నెంబర్ :-9000005078

ప్రకాష్ జాదవ్ 9133935333

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION

HAIR PROBLEMS

BEFORE AFTER

ARAVINDA AYURVEDA HAIR OIL

- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP - MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS

REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.

TELANGANA & ANDHRA PRADESH

CONTACT : 8886084055

Pro. S. Bheema, S.Munna Cell : 83176 60648, 6372481091.

Sri BS MOTORS శ్రీ బి.యస్ మోటర్స్

Car Services The Best Service

బాబురావు కాంప్లెక్స్, బైపాస్ రోడ్, నాయుడుపేట, ఖమ్మం.

ఆయిల్ చేంజ్ | డెంటింగ్ పేయింటింగ్ | బ్యాటరీ సర్వీస్ | ఇంజన్ రిపేర్ | టైమింగ్ బెల్ట్ | ఫోమ్ వాష్ | ఏసి సర్వీస్ | ఎలక్ట్రికల్ సర్వీస్ | డోర్ రిపేర్స్ | సెన్సార్ వర్క్స్

24/7 SERVICE

సుగుణ హాస్పిటల్

ప్రసూతి మరియు మల్టీస్పెషాలిటి హాస్పిటల్

నార్మల్ డెలివరికి అధిక ప్రాధాన్యత

24 గం॥లు వైద్య సేవలు | ఫార్మసీ ల్యాబ్ | ఎమర్జెన్సీ ప్రసూతి వైద్య సేవలు

నార్మల్, సిజేరియన్, హైరిస్క్ డెలవరీలు చేయబడును.

సంతానం లేని వారికి IUI పద్ధతి ద్వారా చికిత్స అందించబడును.

ట్యుబెక్టమీ, హిస్టరెక్టమీ ఆపరేషన్స్ లాప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా చేయబడును.

డా॥ టి.సుగుణ

స్త్రీల ప్రసూతి, గర్భకోశ వ్యాధుల మరియు సంతాన సాఫల్య వైద్య నిపుణులు

24/7 HOURS EMERGENCY SERVICE

ధనాల (L.G) ప్రసాద్ చౌదరి

మేనేజ్‌మెంట్

5-3-82, పాకబండ బజార్, సింధూర్ పాన్‌షాప్ ప్రక్కన, బోనకల్ క్రాస్ రోడ్, ఖమ్మం

7661999222, 8883108108

BOOK APPOINTMENT 8883 108 108


## మున్సిపాలిటీలకు తెలంగాణ ప్రభుత్వం భారీ నజరానా



**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

రూ. 2,780 కోట్లు విడుదల చేసిన రేవంత్ రెడ్డి సర్కార్‌లి 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2432 పనులకు ఆమోదం వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యం రాష్ట్రంలోని 138 మున్సిపాలిటీలకు రూ. 2,780 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ తెలంగాణ కోర్ అర్బన్ సిటీని మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రమంతటా ఉన్న పట్టణాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం.

## పవన్‌ను కలిసిన హైడ్రా కమిషనర్ విశేషమేనా?



**మంగళగిరి నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

హైడ్రా కమిషనర్ ప్రత్యేకంగా మంగళగిరి వెళ్లి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. దాదాపుగా రెండు గంటల పాటు వారి మధ్య పలు అంశాలపై చర్చలు జరిగాయి. ప్రధానంగా హైడ్రా అంశాలపైనే చర్చించినట్లుగా తెలుస్తోంది. హైడ్రా ఏర్పాటు సమయంలో .. రంగనాథ్ తీసుకున్న చర్యలు, బడాబాబుల ఫామ్ హౌసుల్ని కూలగొట్టి చెరువుల్ని కాపాడిన వైనానికి మంచి పబ్లిసిటీ వచ్చింది. ఆ సమయంలో పవన్ కల్యాణ్ కూడా.. ఏపీకి కూడా హైడ్రా లాంటి వ్యవస్థ ఉండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తర్వాత హైడ్రా దూకుడు కారణంగా చాలా సమస్యలు వచ్చి పడ్డాయి. ముఖ్యంగా అమీన్ పూర్ లో కూల్చివేతల తర్వాత పేదల ఇళ్లపైకి వెళ్తున్నారన్న ప్రచారం జరిగింది. దాంతో హైడ్రాకు వచ్చిన పాజిటివ్ ఇమేజ్ పోయి..నెగెటివ్ ఇమేజ్ వచ్చింది. ఆ తర్వాత దూకుడు తగ్గించుకున్న హైడ్రా ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేస్తున్నారు. బతుకమ్మ కుంటకు పూర్వ స్థితి తీసుకురావడం మంచి పేరు తెచ్చిపెట్టింది.

హైడ్రా లక్ష్యాలు.. ఏపీలో హైడ్రా పద్దతుల్ని ఎలా ఉపయోగించుకోవచ్చు అన్న అంశాలపై రంగనాథ్ తో పవన్ కల్యాణ్ చర్చించినట్లుగా తెలుస్తోంది. ఈ అంశాలపై మాట్లాడుకుందామని..పవన్ కల్యాణ్ ఆహ్వానం మేరుక రంగనాథ్.. మంగళగిరి వచ్చారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

మూడు రోజుల దుబాయ్ పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు ఇవాళ ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన సాగింది. ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో కీలక సమావేశాల్లో సీఎం చంద్రబాబు బృందం పాల్గొంది. నవంబర్ 14, 15న విశాఖలో జరగనున్న సి.ఐ.ఐ ఇన్వెస్టర్స్ మీట్కు వారిని ఆహ్వానించింది. నిన్న గల్ఫ్ దేశాల్లో ప్రవాసాంధ్రులతోనూ సీఎం సమావేశమైన సంగతి తెలిసిందే.


# S.S. MINI సూపర్ మార్ట్ అమ్మబడును

అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.

Contact : 8522822750, 9000005078


## తెలంగాణ మద్యం టెండర్లపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**




అక్టోబర్ 25 అక్టోబర్ 25: తెలంగాణ మద్యం టెండర్లపై దరఖాస్తును గడువు పెంచడం చట్ట విరుద్ధమంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టులో వేసిన పిటిషన్ పై శనివారం న్యాయమూర్తి ఎన్ తుకారంజీ విచారణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఈనెల 18 నుంచి 23 వరకు రూ.5వేల దరఖాస్తులే వచ్చాయని.. గడువు పొడిగించడం ప్రభుత్వ విధానపరమైన అంశమని ఏఏజీ కోర్టుకు తెలిపారు. తెలంగాణలో మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారంతో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే, రాష్ట్రంలో బీసీ బంద్, బ్యాంకుల బంద్‌లతో దరఖాస్తు చేసుకోలేకపోయామన్న ఫిర్యాదులతో ఎక్సైజ్ శాఖ మద్యం షాపుల దరఖాస్తుల గడవును ఈనెల 23 వరకు పొడిగించింది. తాజాగా, మరింత గడువు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం హై కోర్టును ఆశ్రయించింది..

## విజయవాడ నకిలీ మద్యం కేసులో రెండో రోజు కస్టడీకి ప్రధాన నిందితులు



**విజయవాడ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

రెండో రోజు కస్టడీలోకి ఏ1 జనార్ధన్‌రావు, ఏ2 జగన్మోహన్‌రావు.. గురునానక్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయంలో ప్రశ్నిస్తున్న అధికారులు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ఆర్థిక మూలాలు, సూత్రధారులపై విచారణ.. వైసీపీ నేత జోగి రమేష్‌తో జనార్ధన్‌రావు సంబంధాలపై ఆరా. జనార్ధన్‌రావు, జగన్మోహన్‌రావును వారంపాటు కస్టడీకి ఇచ్చిన కోర్టు.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మరో 2 రెండు మృతదేహాల గుర్తింపునకు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చిన అధికారులు.




**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

మృతులుఅమృత్‌కుమార్ (బిహార్), దీపక్‌కుమార్ (ఒడిశా) కుటుంబసభ్యులకు సమాచారం. విజయవాడవచ్చి డీఎన్ఏ నమూనాలు ఇవ్వాలని కుటుంబసభ్యులకు సమాచారం. డీఎన్ఏ నివేదికలు వచ్చాక మృతదేహాలు కుటుంబసభ్యులకు అప్పగించనున్న అధికారులు.

# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

# మక్తల్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలోని మంథన్ గోడ్, భూత్పూర్, సత్యారం, గ్రామాల నందు స్థానిక మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం నేడు వడ్ల కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ వీరు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసి వారికి ఎటువంటి ఇబ్బంది ఉన్న పై అధికారులకు తెలియజేయ్యాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమం లో ఏ ఏం సి డైరెక్టర్లు శ్రీనివాసులు రంజిత్ రెడ్డి ఫయాజ్ ఐకేపీ అధికారి నారాయణ సీసీ లు,మహిళా సంఘాల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదపుటంచున ప్రయాణం

ఇటీవల లోడుతో వస్తున్న టిప్పర్ వాహనం దిగబడిన చిత్రం
సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా .మండల పరిధిలోని జక్లేర్ బస్టాండ్ ప్రాంగణం నుంచి జక్లేర్ గ్రామంలోపలికి వస్తున్న క్రమంలో బీటీ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారిందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అసలే మలుపుల ప్రదేశమని,ఆపై రహదారి కోతకు గురి కావడంతో ఎదురెదురుగా వస్తున్న ఆటోలు,కార్లు,బస్సులతో పాటు లోడుతో వస్తున్న భారీవాహనాలు రోడ్డు దింపే క్రమంలో కోతకు గురైన ప్రదేశాలలో దిగబడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు ఈ ప్రదేశాలను గుర్తించి కోతకు గురైన రహదారిపై మట్టిని వేసి ప్రమాదాలను నివారించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం

108 అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా : మక్తల్ మండలంలోని అడవి సత్యారం గ్రామానికి చెందిన ఎస్ రేణుక తనకు నాలుగవ కాన్పు నిమిత్తం,పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 కి సమాచారం అందించింది, సమాచారం అందుకున్న 108 సిబ్బంది అంబులెన్స్ పదినిమిషాల్లో, సంఘటన స్థలానికి చేరుకొని, మార్గమధ్యలో వాడ్వాట్ గేట్ దగ్గర అంబులెన్స్ లోనే" మగ బిడ్డ జన్మించింది.టెక్నీషియన్ రామాంజనేయులు , డాక్టర్ వినయ్ సూచనలతో అంబులెన్స్ లోనే డెలివరీ చేయడం జరిగింది, తర్వాత వారిని మాగనూరు పీహెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది, అక్కడ డ్యూటీలో ఉన్న వైద్యులు పరీక్షించి, అత్యవసర సమయంలో 108 సిబ్బంది సకాలంలో స్పందించి తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడారని వైద్యులు మరియు పేషంట్ బంధువులు 108 సిబ్బందిని అభినందించారు

# డిఏ బకాయిలు చెల్లించి పిఆర్సి ప్రకటించాలి : టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, ఇస్లావత్ హాథీరామ్ డిమాండ్



నివాస్ న్యూస్ ఆళ్లపల్లి

ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను తక్షణమే చెల్లించి, కొత్త పిఆర్సిని ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాథీరామ్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జడ్పీహెచ్ఎస్ మర్కోడు పాఠశాలలో సంఘం మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాథీరామ్ పాల్గొని మాట్లాడుతూ.. పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో ఉపాధ్యాయులను డిప్టేషన్ పై తీసుకోవడం వల్ల ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్న సందర్భంలో, ఉపాధ్యాయులను తనిఖీ బాధ్యతల కోసం తీసుకోవడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.కాంప్లెక్స్ స్థాయి నుండి సిఆర్పీలు, ఎంఈఓలు, డీఈవోలు ఖాళీలను భర్తీ చేసి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు. పాఠశాలల్లో ఆన్‌లైన్ విధానాల పేరుతో ఉపాధ్యాయులపై పని భారం పెరిగి, బోధనా సమయం వృథా అవుతోందని ఆయన విమర్శించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు,పండిట్ మరియు పి ఈ టి ల అప్గ్రేడ్ ప్రక్రియను తక్షణమే చేపట్టాలని, సిఆర్టిల జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 2008 డీఎస్సీకి చెందిన ఉపాధ్యాయుల జీతాలను కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు డి.నాగేశ్వరరావు, జి.వీరన్న బాబు,ఈ.సమ్మక్క, శారదామ్మ,వేణు,ప్రేమ్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంకు మూలం ఆయుర్వేదం

సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య

నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





సంగారెడ్డి: అక్టోబర్ 25 ( నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఆరోగ్య సమస్యల పరిష్కారానికి భారతీయ ఆయుర్వేదం సంపూర్ణ పరిష్కారాలు సూచిస్తుందని, వైద్యంకు మూలం ఆయుర్వేదమని సీనియర్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య సూచించారు. శనివారం ధన్వంతరి జయంతి ఉత్సవాల్లో భాగంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ, ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ ఆసుపత్రి సహకారంతో సంగారెడ్డి విద్యానగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయుర్వేద బ్రహ్మ ధన్వంతరి వారసత్వం కలిగిన నాయి బ్రాహ్మణుల సేవలు నేటి సమాజంలో ప్రశంసనీయమని కొనియాడారు. బ్రిటిష్ వారి పాలనలో భారతీయ ఆయుర్వేదం నిర్లక్ష్యం చేయబడిందన్నారు. నేటి స్వతంత్ర భారతంలో ఆయుర్వేదం యొక్క విశిష్టత పెరిగి విరివిగా ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. అనారోగ్య సమస్యలతో ఇతర దేశాల నుండి మన దేశంలోని ఆయుర్వేద ప్రకృతి వైద్యశాలలకు వస్తున్న ప్రజలే ఇందుకు నిదర్శనమని సూచించారు. ఎంఎన్ఆర్ ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అభినందించారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి న్యాయసేవలను అందించడం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందడం ద్వారా న్యాయ పరిరక్షణ పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఉచిత న్యాయ సహాయ సేవలు, మధ్యవర్తిత్వం, లోకాధాలత్‌ల ద్వారా వివాద పరిష్కారం, పింఛన్, సేవా ప్రయోజనాలు, మహిళా, వృద్ధుల హక్కులు, ఆస్తి వివాదాలు, వినియోగదారుల రక్షణ చట్టాలు వంటి అంశాలపై వివరించారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో వ్యాధుల సంబంధించిన అన్ని పరీక్షలతో పాటు మహిళలకు సంబంధించిన పరీక్షలు, షుగర్, బిపి, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, అధ్యక్షులు మాణిక్ ప్రభు ప్రధాన కార్యదర్శి శ్రీశైలం సభ్యులు రంజోల్ ప్రభు, పెంటయ్య, స్వాగత్ ప్రభు, శేఖర్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, రాజారాం, మోహన్, మహిళ విభాగం సభ్యులు సుధామణి, మల్లేశ్వరి, పద్మావతి, జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాజారామ్, యూత్ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, సభ్యులు హనుమంతు, అనిల్, వీరన్న, సత్యం, అంజయ్య, ఎంఎన్ఆర్ ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగించాలి

-ప్రత్యేక నిఘావ్యవస్థను ఏర్పాటు చేసి ప్రమాదాలు తగ్గించాలి
-నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్



పటాన్ చేరు: అక్టోబర్ 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి) వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాంగించి ప్రత్యేక నిఘావ్యవస్థను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు కర్నూలు బస్సుప్రమాద ఘటనలో పలువురు మరణిచడం పై మెట్టుశ్రీధర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు ప్రమాదాలు జరిగినపుడే తనిఖీలు చేసి చేతులుదులుపుకుంటున్నారని నిరంతరం ఈ ప్రక్రియా కొనసాగకపోవడం కారణంగానే ప్రవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు భరితెగించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని మెట్టుశ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది చెక్పోస్టుల వద్ద సరైన తనిఖీలు లేక కేవలం ప్రయాణికులను తరలించాల్సిన బస్సులు ప్రమాదకర వస్తువులు స్మగ్లింగ్ గూడ్స్ ను తరలించడం పూర్తి అధికారుల వైఫల్యమేనని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రవేటు ట్రావేల్స్ ఆగడాలకు అడ్డుకట్టవేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

# పాఠశాల నిర్మాణానికి అవసరమైన సదుపాయాల ఏర్పాట్లు చేయాలి: సహాయ కలెక్టర్ సౌరభ్ శర్మ



నివాస్ న్యూస్ పాల్వంచ

భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని కోయగట్టు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సహాయ కలెక్టర్ సౌరభ్ శర్మ సందర్శించారు.పాఠశాల నూతన భవనం నిర్మాణం కోసం అనుకూలమైన స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.ఇటీవల ములుగు జిల్లాలోని కోయ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటైన పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని,కోయగట్టు గ్రామంలో కొత్త పాఠశాల నిర్మాణానికి అవసరమైన సదుపాయాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోయగట్టు ప్రాథమిక పాఠశాల హెచ్. ఎం ఎన్. భిక్షం,ఆదాయ శాఖ అధికారి, అటవీ శాఖ అధికారి సుధారాణి, పంచాయతి కార్యదర్శి నారాయణ స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గం లేక మంచం పై గర్భిణి తరలింపు



కన్నయ్య గూడెం మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 25

ములుగు జిల్లా కన్నాయిగూడెంమండలంచిట్యాల గ్రామ శివారు గొత్తికోయాగూడెంలో శుక్రవారంసాయంజ్యోతిఅనే గోత్తికోయ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి.సరైన మార్గం లేకపోవడంతో కిలోమీటరు దూరంవద్ద 08 వాహనాన్ని నిలిపి, గర్భిణీ స్త్రీనిమంచంపై మోసుకొచ్చి సిబ్బంది ఆస్పత్రికి తరలించారు.వెంటనే స్పందించిన108 సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కెవిఎస్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కాకినాడ : నగరంలోని శ్రీరామ్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కెవిఎస్ జూనియర్ కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీనగర్‌లో కెవిఎస్, డికెవిఎస్ పేర్లు చెప్పి కళాశాల నిర్వహిస్తున్న కళాశాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ కళాశాల నడుస్తుందని, అయినా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికే పలు దఫాలుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. నగర నడిబొడ్డున అనుమతులు లేకుండా కళాశాలను నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోకపోడానికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కారుణ్య మరణానికి అవకాశం ఇవ్వండి

అమరావతి బ్యూరో : రాజధాని నిర్మాణం కోసం చేపట్టిన భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)లో తనకున్న ఐదు సెంట్లు ఇంటి స్థలాన్ని తీసుకున్న అధికారులు ప్రత్యామ్నాయ భూమి ఇవ్వకుండానే.. ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, ఈ సమయంలో తనకు వేరేమార్గం లేదని కారుణ్యమరణానికి అవకాశం ఇవ్వాలని గుంటూరు జిల్లా రాయపూడి గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఆమె పిటీషన్‌ను విచారణకు స్వీకరించి 29253 నెంబరు కేటాయించింది. దీనిపై పిటీషన్ దాఖలు చేసిన ఆమె తరుపు న్యాయవాది మీడియాతో మాట్లాడారు. రాయపూడికి చెందిన నెల్లూరు శేషగిరిమ్మకు గతంలో ఎకరంన్నర భూమి ఉందని తెలిపారు. దీనిలో 1.45 సెంట్ల భూమిని ప్రభుత్వం మత్స్యకారులకు కేటాయించింది.

# నేటి నుంచి కవిత 'జాగృతి జనం బాట'



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నేటి నుంచి 'జాగృతి జనం బాట'లో పాల్గొననున్నారు. ఉ.9.30 గంటలకు హైదరాబాద్ గన్ పార్క్ ని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి మీడియాతో మాట్లాడుతారు. అక్కడ నుంచి మ.ఒంటి గంటకు నిజామాబాద్లోని ఇందల్వాయి టోల్ గేటికి చేరుకున్నాక ఆమెకు కార్యకర్తలు స్వాగతం పలుకుతారు. 4 నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా సాగే ఈ యాత్రలో మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులతో ఆమె భేటీ కానున్నారు.

# కర్నూల్ బస్సు ప్రమాదానికి కారణం అయిన లోఫర్ డ్రైవర్ గాడు వీడే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

10 వ తరగతి డూప్లికేట్ సర్టిఫికెట్ తో డ్రైవింగ్ లైసెన్స్ పొంది బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న డ్రైవర్ లక్ష్మయ్య గాడు వీడే కర్నూలు ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైన బస్సును నడిపిన డ్రైవర్ లక్ష్మయ్య ను అరెస్ట్ చేసిన పోలీసులు 5వ తరగతి వరకే చదువుకుని, నకిలీ 10వ తరగతి సర్టిఫికెట్లతో హెవీ లైసెన్స్ పొందిన లక్ష్మయ్య పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన వాడు లక్ష్మయ్య

# మంచిర్యాల లిలంచం తీసుకుంటూ జిల్లా అధికారి ఏసీబీ వలలో



**మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

మంచిర్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏ సి బి) అధికారులు ఓ జిల్లా అధికారిని లంచం తీసుకుంటూ పట్టుకున్నారు. జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ తన నివాసం ం మంచిర్యాల కేంద్రంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో రెండు లక్షల రూపాయలు లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ బృందం చేతికి చిక్కారు. సస్పెండ్ అయిన ఉద్యోగికి పెరిగిన వేతనాలు మంజూరు చేసే క్రమంలో మొత్తం 7 లక్షలు లంచం డిమాండ్ చేసిన బిక్కు నాయక్, తొలి విడతగా 2 లక్షలు తీసుకునే సమయంలో వలపన్ని పట్టుబడ్డారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం వల పన్నిన ఏసీబీ అధికారులు ఆయనను రంగే హస్తంగా అరెస్ట్ చేశారు. ప్రస్తుతం మంచిర్యాల కలెక్టరేట్‌లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వేములవాడ - రాజన్న ఆలయం హుండీ లెక్కింపు వివరాలు



**కరీంనగర్, నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

36 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల, 19 లక్షల, 35 వేల, 165రూపాయలు 2,19,35,165 రూపాయలు మిశ్రమ బంగారం: 124 గ్రాముల 500 మిల్లీ గ్రాములు మిశ్రమ వెండి: 10 కిలోల 500 గ్రాములు

# కాల్పుల ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

ఇద్దరు దొంగలు కానిస్టేబుల్ పై కత్తితో దాడికి యత్నించారు. వెంటనే డీసీపీ చైతన్య స్పందించి.. కాల్పులు జరిపారు.. రెండు రౌండ్లు ఫైర్ చేశారు.. ఒకడికి గాయాలయ్యాయి.. వారిని నాంపల్లి ఆసుపత్రికి షిఫ్ట్ చేశాం.. మీకు వివరాలు మళ్లీ చెబుతాం.

# వీడిన కర్నూలు బస్సు ప్రమాద ఘటన మిస్టరీ



**కర్నూల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన కీలక విషయాలు బైకర్ శివశంకర్ స్నేహితుడు ఎర్రిస్వామిని పలు కోణాల్లో ప్రశ్నించిన పోలీసులు బంక్‌లో పెట్రోల్ పోయించుకున్న తర్వాత బైక్ నడిపిన శివశంకర్ ఈ క్రమంలో బైక్ స్కిడ్ అయ్యి రోడ్డు పక్కనున్న డివైడర్‌ను ఢీకొట్టడంతో శివశంకర్ అక్కడికక్కడే మృతి బైక్‌పై వెనుక కూర్చున్న ఎర్రిస్వామికి స్వల్ప గాయాలు ఆ తర్వాత అదే మార్గంలో వచ్చిన వేమూరి కావేరి ట్రావెల్స్ రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు వెల్లడించిన కర్నూలు పోలీసులు

# సెల్ ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకునే యత్నం చేసిన డీసీపీ చైతన్య

## చైతన్య పైకత్తి తో దాడికి యత్నం చేసిన దొంగ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

స్వయంగా దొంగ పై గన్ ఫైర్ చేసిన డీసీపీ చైతన్య సెల్ ఫోన్ దొంగను పట్టుకునే యత్నం లో డీసీపీ మీద కత్తి తొ దాడికి యత్నంచిన చైన్ స్నాచర్ టి తోపులాటలో కింద పడ్డ చైతన్య గన్ మెన్ గన్ మెన్ వెపన్ తీసుకొని సెల్ ఫోన్ శ్నాచర్ పై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య మూడు రౌండ్ల పాటు కాల్పులు జరిపిన డీసీపీ

# ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యా

రైతుల సంక్షేమమే ధ్యేయంగా మేము పని చేస్తాం...
రైతుల సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందు ఉంటాను...
గత ఏడు సంవత్సరాలుగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న మార్కెట్ కమిటి...
రైతులకు సేవలు అందించడమే పాలకవర్గ ముఖ్య లక్ష్యం...
ప్రతి క్షణం రైతులకు అందుబాటులో ఉంటాం..
లైసెన్స్ లేని పత్తి కొనుగలుదార్లను నివారించి ప్రభుత్వంమే నేరుగా రైతులు దగ్గర కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం...
ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి...
ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు...
రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం...
మిల్లర్ల లైసెన్సులను రద్దు చేస్తాం. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పరికరాలు లేకుంటే మార్కెట్ కమిటీకి వచ్చి తీసుకువెళ్లండి...
అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలి.
రైతు సంక్షేమమే మన ధ్యేయం... రైతన్న లేకపోతే మనం లేము

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 25**



శనివారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి గారు విచ్చేసి ములుగు మార్కెటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సందర్భముగా కళ్యాణి గారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి మార్కెట్ కమిటి పాలకవర్గం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నది అని, కానీ ఇప్పుడు మార్కెట్ కమిటి సమస్యలపై దృష్టి సారించి మార్కెట్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. అలాగే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. అలాగే లైసెన్స్ లేని పత్తి కొనుగోలు దారుల అక్రమాలను నివారించి, రైతుల దగ్గర నుండి ప్రభుత్వమే పత్తిని కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి అని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని, రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది అని, రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లులను, మిల్లర్లను ఉపేక్షించేది లేదని, వెంటనే వారి లైసెన్సులు రద్దు చేయిస్తాం అని అన్నారు. రైతన్న లేకుంటే మనం లేమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సెద సారంగం, డైరెక్టర్లు రసపుత్ సీతారాంనాయక్, కొమరం బాలయ్య, లక్కీ వెంకన్న, ముక్తి రామస్వామి, చెర్ప పగడయ్య, పాలకుర్తి సమ్మయ్య, అర్రెం వెంకన్న, ఆలోత్ దేవ్ సింగ్, పెద్ది రాజ్ కుమార్, పోరిక ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఐ.జె.యు (టీయూడబ్ల్యూజె) వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా. బాదావత్ బాలాజీ నాయక్

**నివాస్ న్యూస్ వరంగల్, అక్టోబర్ 25 :**



వరంగల్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు) జిల్లా జాయింట్ సెక్రటరీగా సీనియర్ రిపోర్టర్ బాదావత్ బాలాజీ నాయక్ ను ఎన్నుకున్నారు. శనివారం వరంగల్ హంటర్ రోడ్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ జరిగిన ఐజేయు జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా కమిటీ ని బలోపేతం చేయుటకు గాను కొంతమంది సీనియర్ జర్నలిస్టులను ఐజె యు కమిటీ లో నూతనంగా ఎన్నుకున్నట్లు ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాదులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐజేయూలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాదావత్ బాలాజీ నాయక్ ను వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్, దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐజేయు ఆదేశానుసారం బాలాజీ నాయక్ ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఐజేయు నేతలు తనపై నమ్మకంతో జాయింట్ సెక్రటరీ గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసులకు వ్యాసరచన పోటీలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది అని ఆర్ ఐ నరసింహ తెలిపారు.

కేటగిరి. 1 కానిస్టేబుల్ నుండి ఏ ఎస్ ఐ వరకు కార్యాలయంలో లింగ వివక్ష.అనే అంశంపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.

కేటగిరీ ఎస్సై నుండి పై స్థాయి అధికారి వరకు గ్రౌండ్ లెవెల్ లో పోలీసులు బలోపేతం చేయడం.అనే అంశంపై ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు ఆర్ ఐ నరసింహ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో సంఘవిద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసుల స్మృతి గా వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోటీలకు వీరి పేర్లను జిల్లా నుండి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను అందరూ పోలీస్ అధికారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు శివ శంకర్, సునీత, శ్వేత, శిరీష, మద్దయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలేరు దిగువ ప్రాంతాల్లో అప్రమత్తత అవసరం


కాకినాడ, ఏలేశ్వరం : ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, కావున దిగువ ప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశించారు. శనివారం ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల నుంచి పది వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఠాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో తహశీల్దార్లు, విఆర్ఒలు హెడ్ క్వార్టర్‌లోఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను ఖాళీ చేయించి పునరావాసా కేంద్రానికి తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బోట్లును సిద్ధం చేయాలన్నారు. రానున్న నాలుగు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కాలువలు పొంగి పొర్లే అవకాశాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

# చర్లపల్లిలో దొంగ డాక్టర్ల దందా : ప్రజల ప్రాణాలతో చెలగాటం!

## ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల ముసుగులో ఆర్ఎంపీ ల అక్రమ వైద్యం

## సెలైన్ లు, ఇంజెక్షన్ల తో అమాయక ప్రజలను దోపిడీ









**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, చర్లపల్లి (అక్టోబర్ 24):**

మేడ్చల్ జిల్లా, చర్లపల్లి ప్రాంతంలో నాటు వైద్యులు (ఆర్ఎంపీలు) నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను తలపించేలా 'ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల'ను నిర్వహిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఎలాంటి వైద్య అర్హత లేకపోయినా, ఈ ఆర్ఎంపీలు ప్రజలను మోసం చేస్తూ అనవసరమైన ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు ఎక్కించి, లక్షల ఖర్చుతో చదివిన ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే ఎక్కువగా అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. చర్లపల్లిలోని 'స్రవంతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్' వ్యవహారం ఇందుకు తాజా ఉదాహరణ.

హద్దులు దాటుతున్న ఆర్ఎంపీల ఆగడాలు

ప్రథమ చికిత్స కేంద్రంలో కేవలం అత్యవసర ప్రాథమిక చికిత్సలు మాత్రమే చేయాల్సి ఉన్నప్పటికీ, ఇక్కడ ఆర్ఎంపీలు ఏకంగా సెలైన్ బాటిళ్లు, యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు ఇస్తూ పూర్తిస్థాయి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. రోగులకు అవసరం లేకపోయినా, ముందుగానే తెచ్చిపెట్టుకున్న ఇంజెక్షన్లు, సెలైన్లను ఉపయోగించి డబ్బులు గుంజుతున్నారు. ఇది ప్రజల ఆరోగ్య భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోంది.

మెడికల్ షాప్‌లతో కుమ్మక్కు: ద్విముఖ ఆదాయం

ఈ ఆర్ఎంపీలు వైద్యం చేయడమే కాకుండా, తాము రాసిన మందులు కేవలం వారికి అనుబంధంగా ఉన్న మెడికల్ షాప్‌లలోనే దొరుకుతాయని ప్రజలను అక్కడికి పంపిస్తున్నారు. నిబంధనల ప్రకారం, డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌పై రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటేనే మందులు విక్రయించాలి. కానీ, ఇక్కడ ఆర్ఎంపీల సాధారణ చీటీలకు కూడా మెడికల్ షాప్‌లు మందులు విక్రయిస్తున్నాయి. ఈ కారణంగా, ఆర్ఎంపీలకు ఇంజెక్షన్లు, గ్లూకోజ్ బాటిళ్ల ద్వారా ఒక ఆదాయం, మెడికల్ షాప్‌ల నుండి కమీషన్ రూపంలో మరో ఆదాయం లభిస్తోంది.

కార్పొరేట్ ఆసుపత్రులతో 'రిఫరల్' కమిషన్ దందా

ఇక్కడి ఆర్ఎంపీలు కొందరు కార్పొరేట్ ఆసుపత్రులతోనూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. తమ వద్దకు వచ్చిన పేద ప్రజలను అనవసరంగా భయపెట్టి, లేని జబ్బులు ఉన్నాయని నమ్మించి, ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడి నుంచి కూడా పెద్ద మొత్తంలో కమీషన్‌లు పొందుతున్నారు. దీనివల్ల అమాయక పేద ప్రజలు అనవసరమైన వైద్య ఖర్చుల భారాన్ని మోయాల్సి వస్తోంది.

చర్యలు తీసుకోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు?

ఎలాంటి అర్హత లేకుండా ప్రైవేటు ఆసుపత్రుల రీతిలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లను నడుపుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి దొంగ డాక్టర్ల ఆగడాలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ (%ణవీనూ%) అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఆర్ఎంపీల ఆగడాలను తక్షణమే అరికట్టాలని, అక్రమంగా నడుపుతున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు జిల్లా వైద్యాధికారులను డిమాండ్ చేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

# రాక్ వర్డ్స్ స్కూల్‌లో విషాదం

**నాలుగో అంతస్తు నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య - తల్లిదండ్రుల ఆవేదన, స్కూల్‌పై ఆరోపణలు**

నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, పోచారం అక్టోబర్ 25:

మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంనంపేట్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం భయానక ఘటన చోటు చేసుకుంది. రాక్ వర్డ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇంటర్ రెండో సంవత్సరం ఎంపీసీ చదువుతున్న అభి చేతన్ రెడ్డి (17) అనే విద్యార్థి కళాశాల భవనం నాలుగో అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఘటన వివరాలు:

గురువారం మధ్యాహ్నం తరగతులు కొనసాగుతున్న సమయంలో, విద్యార్థి అభి చేతన్ ఆకస్మికంగా భవనం నాలుగో అంతస్తు నుండి దూకాడు. సహ విద్యార్థులు, బోధకులు షాక్‌కు గురయ్యారు. వెంటనే స్కూల్ సిబ్బంది అతన్ని మేడిపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే విద్యార్థి మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.

విద్యార్థి వివరాలు:

మృతుడు కీసర మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి కుమారుడు. ప్రతిరోజూ తండ్రే స్వయంగా స్కూల్‌కి తీసుకెళ్లి వదిలేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో యాద్గార్‌పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

తల్లిదండ్రుల ఆవేదన – యాజమాన్యంపై ఆరోపణలు:

విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ,

"నాలుగో అంతస్తు నుండి దూకేంతవరకు స్కూల్ యాజమాన్యం ఏం చేసింది? స్కూల్‌లో సీసీ కెమెరాలు లేవా?" అంటూ ప్రశ్నించారు.

తమ కుమారుడి మరణానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని వారు ఆరోపించారు. స్కూల్‌లో భద్రతా చర్యలు సక్రమంగా లేకపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్కూల్ యాజమాన్యం వివరణ:

స్కూల్ యాజమాన్యం ప్రకారం, విద్యార్థి అభి చేతన్ గత కొన్ని నెలలుగా తరగతులకు సక్రమంగా హాజరు కాలేదని, ఈ విషయంపై తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థి మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు




గుర్తించినట్లు స్కూల్ కమిటీ సభ్యులు తెలిపారు.

పోలీసుల దర్యాప్తు కొనసాగుతుంది:

ఈ ఘటనపై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థి స్వయంగా దూకాడా? లేక ఇతర కారణాలు ఉన్నాయా? ఉపాధ్యాయుల వేధింపులు లేదా మానసిక ఒత్తిడి కారణమా? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. విద్యార్థి ఆత్మహత్య వెనుక ఉన్న నిజమైన కారణాలు విచారణలో వెలుగులోకి రానున్నాయి.

ప్రాంతమంతా దిగ్భ్రాంతి:

యువ విద్యార్థి ఆత్మహత్య వార్త స్థానికులు, సహ విద్యార్థులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

"పఠశాలల్లో భద్రతా చర్యలు కఠినంగా ఉండాలి, విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం" అని తల్లిదండ్రులు, సామాజిక వర్గాలు కోరుతున్నారు.

# బడా నేతల పరిచయం బడి పిల్లలతో బిజినెస్

## ములకలచెరువు ఆక్స్ఫర్డ్ స్కూల్ పై చర్యలేవి.?

అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్

అక్టోబర్ 25 ప్రాథమికోన్నత పాఠశాల వరకు గుర్తింపు తెచ్చుకుని హైస్కూల్ వరకు నడిపిస్తున్న అటువైపు కన్నెత్తి చూడని మండల విద్యాశాఖ అధికారి. ప్రైవేటు స్కూల్ ల మత్తులో తూగుతున్న విద్యాశాఖ అధికారులు. స్కూలు వాహనాలపై నర్సరీ నుండి పదవ తరగతి వరకు తమ స్కూల్లో విద్యానందిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం. గతంలోనే ఈ స్కూల్ పై రెండు మూడు పర్యాయాలనుండి ఈ స్కూల్ పై అనేక ఫిర్యాదులు వస్తున్న పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారి రమణ. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం




వెనుక అధికార పార్టీకి సంబంధించిన అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రశ్నించిన విద్యాశాఖ అధికారులపై మీడియా వారిపై హుకుం జారీ చేస్తున్న ఆక్స్ఫర్డ్ యాజమాన్యం. కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్న పట్టించుకోకుండా ఉండడంపై విద్యాశాఖ అధికారులపై పలు అనుమానాలకు దారితీస్తుంది.

# సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నరసయ్య



**కురవి అక్టోబర్ 25(నీవాస్ న్యూస్)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొరివి మండలం త ట్టుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బేతమల సహదేవ్ ను మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నరసయ్య సీరోల్ మాజీ ఎంపీటీసీ బొజ్యానాయక్ తట్టుపల్లి మాజీ ఎంపీటీసీ పోతుగంటి వెంకన్న సీరోల్ మాజీ సర్పంచ్ తగరం వెంకన్న తదితరులు పరామర్శించడం జరిగింది.

# పెండెం బచ్చమ్మ దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ మాజీమంత్రి సత్యవతి రాథోడ్



**కురవి అక్టోబర్ 25(నివాస్ న్యూస్):**

మండల సాక్షి దినపత్రిక విలేకరి, టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్ మేనత్త పెండెం బచ్చమ్మ దశదినకర్మకు కురవిలో హాజరై, చిత్రపటం ఎదుట నివాళులు అర్పించిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్, బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరాంనాయక్, ఐలి నరహరిగౌడ్, బాదె నాగన్న, గుగులోత్ నెహ్రూనాయక్, బోడ శ్రీనివాస్, గణేష్, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కురవి మండలఅధ్యక్షులుడాక్టర్ దడిగల శరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**సీరోల్ అక్టోబర్ 25(నివాస్ న్యూస్**

తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతపల్లి లో శనివారం రోజున క్రీడా దుస్తులు 25 మంది విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ అధ్యక్షతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరణమని అన్నారు. .స్ఫూర్తి ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి ,మాట్లాడుతూ విద్యార్థుల ను క్రీడల లలో ప్రోత్సాహించాలని ఉద్దేశంతో క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందించుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు చదివే పిల్లలకు



బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమములో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య,ఉపాధ్యాయులు నాగరాణి,సత్తార్,వజ్ర కుమారి,రవీందర్,జ్యోతి,మాధవ్,ప్రదీప్ కుమార్ , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కర్నూలు దుర్ఘటన. బస్సును పక్కకు తీస్తుండగా బోల్తా పడిన క్రేన్



**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 25**

కర్నూలు శివారులోని చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదం జరిగిన స్థలంలో మరో దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును పక్కకు తీస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ డ్రైవర్‌కు గాయలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. బైకును ఢీ కొని మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

# నిర్లక్ష్యంగా 'మిడ్డే మీల్స్' పథకం

కాకినాడ :నివాస్ న్యూస్ ప్రతినిధి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంగా పేరు మార్పు చేసి అమలు చేస్తున్నప్పటికీ తీరు తెన్నులలో మార్పు మాత్రం కనిపించడం లేదు. నిర్లక్ష్యపు నీడలో ఈ పథకం కొట్టుమిట్టాడుతోందనే విమర్శలు తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లాలో పలు మండలాల్లో మిడ్డే మిల్ వర్కర్లకు 3 నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇప్పటికే అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్నారు. కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే దుస్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 1,253 పాఠశాలల్లో 1,33,258 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రైమరీ విద్యార్థులు 36,832 మంది, యూపి విద్యార్థులు 9,552, హైస్కూలు విద్యార్థులు 86,874 మంది ఉన్నారు. జిల్లాలో సుమారు 2,424 మంది కార్మికులున్నారు.

# చంద్రుగొండ మండలం పి ఆర్ టి యు అధ్యక్షుడుగా బాదావత్ శ్రీను



నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి

లక్ష్మీదేవిపల్లి మండలంలోని దారా ఫంక్షన్ హాల్‌లో పి.ఆర్.టి.యు జిల్లా కార్యనిర్వాహక సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పూణెం నరసయ్య, కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టేకుల బంజారా పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రుగొండ మండలం పి.ఆర్.టి.యు అధ్యక్షులుగా బాదావత్ శ్రీను ను మండల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడిని పి.ఆర్.టి.యు టి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి మండలం పి.ఆర్.టి.యు జనరల్ సెక్రటరీగా తాటి సూరయ్య ను ఎన్నుకున్నారు.

# అనుమతి లేకుండా చిరంజీవి పేరు, ఫొటోలు వాడొద్దు కోర్టు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

అనుమతి లేకుండా చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాలకు వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు స్పష్టం చేసింది. పేరు, ఫొటోల ఏఐ మార్ఫింగ్‌తో తన ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఇటీవల చిరు కోర్టును ఆశ్రయించారు. ఈక్రమంలోనే ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో 30 మందికి నోటీసులు జారీ చేసింది.

# రౌడీలుస్నాచర్స్ పై ఉక్కుపాదం మోపుతాం

ఆత్మరక్షణలో భాగంగా డీసీపీ కాల్పులు జరిపారు. సిపి సజ్జనార్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

ఈరోజు సాయంత్రం 5 గంటలకు చాదరగట్టి విక్టోరియా ప్లేగ్రౌండ్ వద్ద ఘటన జరిగింది. రౌడీ షీటర్ మొబైల్స్ స్నాచర్స్ ఇద్దరూ స్నాచింగ్ చేస్తుండగా డీసీపీ చైతన్య పట్టుకునే ప్రయత్నం చేశారు. రౌడీ షీటర్ మమ్మద్ ఉమర్ అన్సారి.. 20కి పైగా కేసు నమోదు అయ్యాయి రెండు పిడి యాక్ట్ లు నమోదు రెండు సంవత్సరాలు జైల్లో ఉన్నాడు దొంగను చేజ్ చేస్తూ పట్టుకునేందుకు డీసీపీ తన గన్ మెన్ వచ్చారు. దొంగ కత్తి తో గన్ మెన్ పై దాడి చేసాడు. వెంటనే డీసీపీ చైతన్య రెండు రౌండ్లు దొంగ పై కాల్పులు జరిపారు. దొంగకు చేతి పై.. కడుపు లో గాయాలయ్యాయి. దొంగకు మాలకపేట యశోద ఆసుపత్రికి తరలించాము. పరారీ లో ఉన్న మరో దొంగ కోసం గాలిస్తున్నాం. రౌడీలు.. స్నాచర్స్ పై ఉక్కుపాదం మోపుతాం.. డీసీపీ స్వల్ప అస్వస్థత కు గురయ్యారు.. గాయలైన కానిస్టేబుల్ లు ఇద్దరూ ఆసుపత్రి లో క్షేమంగా ఉన్నారు.

ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తాం.

మహమ్మద్ ఉమర్ అన్సారీ.. కేసులు.. నేరాలు.. అతనికి సహకరిస్తున్న వారిని గుర్తిస్తాం...

# విద్యార్థులకు క్రీడా దుస్తువుల పంపిణీ



కురవి అక్టోబర్ 25(నివాస్ న్యూస్)

తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కురవి మండల మోదుగులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 25 మంది విద్యార్థులకు క్రీడా దుస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మోద్గుల గూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి అధ్యక్షత వహించారు. వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ వారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం,మనమే కాకుండా మనతో పాటు మన వారిని అందరూ అత్యున్నతులుగా ఎదిగేలా కృషి చేయాలని కోరారు . ఆటల పట్ల ఆసక్తి ఉన్నవారు, క్రీడలతోపాటు విద్యా విధానంలో కూడా చురుకుగా ఉంటారని చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థి జీవితంలో ముఖ్యం అని అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలనె ఉద్దేశంతో క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందించుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు.ప్రవేటు పాఠశాలకు దీటుగా , ఉండే విధముగా పభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు క్రీడా సమయంలో ధరించే దుస్తులను అందచేశాము అన్నారు. విద్యార్థులు దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా ఉన్నత స్థాయిలో ఎదగాలనే సదుద్దేశంతో ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంద చేశాము అన్నారు. ఈ కార్యక్రమములో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య, స్టెప్ హెూప్ ఫౌండేషన్ అధ్యక్షుడు యన్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు లత, ఇందిరా, సలీమ్,వీరన్న, దీపిక, రజిత, భాగ్యలక్ష్మి ,టి.రమేష్ ,బాలాస్టి రమేష్ ,వెంకన్న, సునీల్ ,అనిత రాణి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు నాడు ఒక మొక్కనైనా నాటండి.



నివాస్ న్యూస్ పాల్వంచ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏదైనా శుభకార్యం నాడు పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మొక్కలు నాటాలని ప్రకృతి అధ్యక్ష ప్రేమికులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఉపాధ్యాయులు భట్టు రాంధన్ పుట్టినరోజు సందర్భంగా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ మాట్లాడుతూ... ప్రకృతి హారత దీక్ష.. భావితరాలకు రక్ష అంటూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చందు, యస్.బాలు, సతీష్, భగవాన్ దాస్ సుక్య మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి పండుగ



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నాగదేవతకు, రాహు కేతువులకు దీపం వెలిగించి భక్తులు తెచ్చుకున్న నైవేద్యాన్ని ఉంచి భక్తిపారవశంతో ఘనంగా పూజలు నిర్వహించుకున్నారు. నాగుల చవితి,నాగుల పంచమి రోజు నాగేంద్రుడిని ఆరాధిస్తే సకల రోగాలు తొలగిపోతాయని, ఆరోగ్యంవంతులవుతారని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కోతుల బెడద నుండి ప్రజలను. పంట పొలాలను రక్షించండి

రేపు తహసీల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి



ఏటూరు నాగారం మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 25మనిషి సమాజంలో నిర్భీతిగా తిరిగే హక్కు రాజ్యాంగం కల్పించింది అది ఈరోజు కోతుల వలన పూర్తిగా నశించిపోయింది. అంతేకాక పెరట్లో. పంట పొలాల్లో పండించే కూరగాయలతో పాటు పంట పొలాలను ధ్వంసం చేయడం కారణంగా రైతులు. పేదలు. చిన్న. మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఊర్లలో ప్రతి ఇల్లు. ప్రతి మనిషి ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారుల దృష్టికి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం లేదు. కాబట్టి కోతులతో బాధపడే వారంతా సమస్య పరిష్కరించేంతవరకు ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి దావూద్ పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈరోజు బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు పంచుతూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల చేత 500 సంతకాల సేకరణ చేసి రేపు ఎమ్మార్వో కార్యాలయం ముందు జరుప తలపెట్టిన ధర్నాకు కోతులతో బాధపడుతున్న అనేక గ్రామాల ప్రజలు. రైతులు. చిరు వ్యాపారులు. పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని దావూద్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి రవి. ఎండి యాకూబ్. బాలేశ్వర్. నాయిని కృష్ణ. జె రవితేజ. బోటా కృష్ణ .లాజర్ అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూల్ బస్సు ప్రమాదంపై వీడిన మిస్టరీ




కర్నూల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

బస్సు ప్రమాదంలో షాకింగ్ నిజాలు 19 మంది ప్రాణాలు తీసిన ఒక బైకర్ యాక్సిడెంట్ అర్ధరాత్రి 2 గంటల సమయంలో పల్సర్ బైక్‌పై తన స్నేహితుడు ఎర్రిస్వామి అలియాస్ నానిని తుగ్గలి గ్రామంలో వదిలేందుకు లక్ష్మీపురం నుండి బయలుదేరిన శివశంకర్ మార్గమధ్యంలో కియా షోరూమ్ వద్ద ఉన్న హెచ్.పి పెట్రోల్ బంక్‌లో రూ.300 పెట్రోల్ నింపుకున్న వీరిరువురూ కొద్ది దూరం వెళ్ళగానే స్కిడ్ అయి డివైడర్‌ను ఢీ కొట్టిన బైక్ రోడ్డు మీద పడి అక్కడికక్కడే మృతి చెందిన శివశంకర్.. రోడ్డుకు దూరంగా పడి స్వల్ప గాయాలతో బయటపడ్డ వెనక కూర్చున్న నాని రోడ్డు మధ్యలో ఉన్న శివశంకర్ మృతదేహాన్ని పక్కకు లాగిన నాని అంతలోనే రోడ్డు మధ్యలో పడి ఉన్న బైక్‌ను ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన బస్సు బస్సు కింద మంటలు రావడంతో భయపడి తన స్వగ్రామం తుగ్గలికి వెళ్ళిపోయిన నాని సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నానిని గుర్తించి, పలు కోణాల్లో విచారించి ప్రమాదం జరిగిన తీరును వివరించిన పోలీసులు.

# మడకం లక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం




మంగపేట మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 25 రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క అక్టోబర్ 16 వ తారీకు నాడు అనగా గురువారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం (రేగులపల్లి ) గ్రామానికి చెందిన మడకం లక్ష్మి ఇటీవల కాలంనుండి అనారోగ్యం తో బాధ పడుతూ నిన్నటి రోజున స్వర్గస్థులు అవ్వగా విషయం తెలుసుకున్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఈ విషయం ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ సీతక్క దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవ తో 5000 రూపాయలు మరియు 50 కేజీ ల బియ్యం ను దశదిన కర్మలకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమం లో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేవార సత్యనారాయణ మరియు గూడెం పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్‌టిసి బస్సులో పొగలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

నందిగామ : విజయవాడ నుంచి కోదాడ వెళుతున్న ఆర్‌టిసి బస్సులో శనివారం సాయంత్రం పొగలు వ్యాపించాయి. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి జాతీయ రహదారి పక్కన బస్సు నిలిపివేశారు. ప్రయాణికులను మరో బస్సులో తరలించారు. ఇంజన్లఓ ఆయిల్ లీకవ్వడం వల్ల పొగలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపారు.

## దుబాయ్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

పెట్టుబడులే లక్ష్యంగా 3 రోజులపాటు దుబాయ్‌లో పర్యటన ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు బృందం గల్ఫ్ దేశాల్లో ప్రవాసాంధ్రులతోనూ సమావేశమైన సీఎం ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన సీఎం నవంబర్ 14, 15న విశాఖలో జరగనున్న.. CII ఇన్వెస్టర్స్ మీట్‌కు ఆహ్వానించిన చంద్రబాబు.

## స్వర్ణముఖినదిలో యువకుల గల్లంతుపై పవన్ దిగ్భ్రాంతి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి-పవన్ నీటిప్రవాహాల దగ్గర హెచ్చరికబోర్డులు పెట్టాలి-పవన్ స్వర్ణముఖినదిలో యువకుల గల్లంతుపై అనిత దిగ్భ్రాంతి ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్‌తో మాట్లాడిన హెూంమంత్రి అనిత

## తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.


ఈ క్రమంలో అడమి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో దీనిని అమలు చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లే పనులు ఇవే

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం నియమిస్తారు. వీళ్ల భూముల వివరాలను పరిశీలించడం, అవకతవకలు ఉన్నవాటిపై విచారణ నిర్వహించడం, అటవీ భూములకు సంబంధించిన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం వీరికి ఉంటుంది.

అదనపు కలెక్టర్ విధులు ఇవే

అదనపు కలెక్టర్ పదవిలో ఉన్న అధికారులు కలెక్టర్‌కు సహాయంగా రెవెన్యూ కార్యకలాపాలు, భూముల కేటాయింపులు, పౌరసరఫరాలు, భూభారతి వంటి అంశాలన పర్యవేక్షిస్తారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలను చూసుకుంటారు. పరిశుభ్రత, పచ్చదనం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తారు మరియు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తర్వాత వీరు ముఖ్యంగా ఉంటారు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

EFS&T Dept., - Appointment of Additional Collectors (Revenue) as Ex-Officio Forest Settlement Officers in the Districts concerned under the Telangana Forest Act, 1967 (Act No.17 of 1967)-Notification –Orders -Issued.

G.O.Rt.No. 92 Dated: 24-10-2025

Read the following:-

1. G.O.Ms.No.430, Energy, Forests, Environment, Science & Technology (For.I) Dept., dt:30.11.1989.
2. G.O.Ms.No.553, EFS&T (For.II) Dept., dt:20.12.1999.
3. G.O.Ms.No.66, Environment, Forests, Science & Technology (For.I) Dept., dt:31.07.2001.
4. G.O Rt.No.109, Revenue (Ser.I) Dept., dt:27.02.2018.
5. PCCF (HoFF), T.G. Hyd.,Rc.No. 666639/2024/WLR-1, Dateds:25.04.2024, 03.10.2024 and 02.07.2025 and 25.08.2025.
6. U.O.Note No.30652/[illegible]/2024, Revenue (Ser.I) dept., dt:24.02.2025 [illegible]

ORDER:

In the G.O. Fourth read above, the Revenue (Ser.I) Dept., have issued orders dispensing with the scheme of "Survey and Settlements of Forest Boundaries" (under Plan) w.e.f 01.03.2018. The Staff working under the said scheme have be relieved from their duties w.e.f 28.02.2018 A.N. and the work of the Forest Settlement Officers was entrusted to the Joint Collectors of the districts concerned with a direction to utilize the services of available staff of the District Revenue Officers and District Forest Officers, till the survey is completed.

2. In the letter Fifth read above, the Principal Chief Conservator of Forests(HoFF), Telangana, Hyderabad has stated that as per sub section(2) of section 4 of the Forest Act 1967, an Officer not below the rank of Revenue Divisional Officer shall be appointed as Forest Settlement Officer to consider the objections if any against the declaration of suitable land as Reserved Forest and to enquire into and determine the existence, nature and extent of any rights claimed by or alleged to exist in favour of any person in or over any land comprised within such limits or to any forest produce of such land and to deal with the same as provided in the chapter II of the Forest Act 1967(Act No.17 of 1967). Accordingly, officers not below the rank of Revenue Divisional Officer were performing the duties of Forest Settlement Officer in the Districts of the combined State. The PCCF(HoFF), Hyderabad, has further stated that the Revenue Department, has no objectionto entrust the work of Forest Settlement Officer to the Additional Collector (Revenue) of the district until creation of specific post in Environment, Forests, Science & Technology Department. Therefore, the PCCF, Hyd., has requested the Govt., to issue suitable orders for appointing Forest Settlement Officer in the Districts of Telangana State at the earliest, in view of abolition of the post of Joint Collectors and replacement with that of Additional Collector.

3. After careful examination of the matter Government hereby appoint Additional Collectors (Revenue) in the districts as Ex-Officio Forest Settlement Officers under clause (C) of sub-section (1) of section 4 of the Telangana Forest Act, 1967 (Act No.17 of 1967).

4. Accordingly, the following Notification shall be published in an Extra-ordinary issue of the Telangana Gazette, dt:31.10.2025.

(PTO)

## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

సీఎం రేవంత్రెడ్డి నేడు ఉదయం 9.30 గంటలకు ఢిల్లీకి వెళ్తునున్నారు. జిల్లా, పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకానికి సంబంధించి ఏఐసీసీ కార్యాలయంలో జరిగే సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డీసీసీ ఆమోద ముద్ర వేయనున్నారు. ఈ నెలాఖరుకు లేదా నవంబర్ మొదటి వారంలో 39 జిల్లాలతో పాటు పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను అధికారికంగా ప్రకటించనున్నారు.

## ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ ట్రావెల్స్ బస్సులపై 289 కేసులు



అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 25

అమరావతి: కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలపై విస్తృత తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై 289 కేసులు నమోదు చేశారు. 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసి రూ.7.08 లక్షల జరిమానాలు విధించారు.

అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు చేశారు. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు చేసి.. 4 బస్సులు సీజ్ చేశారు. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేవని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేదని 13 బస్సులపై కేసులు ఫైల్ చేశారు. అగ్నిమాపక పరికరాలు లేవని 103 బస్సులపై, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులపై, ఇతర ఉల్లంఘనలపై 127 కేసులు నమోదు చేశారు. ప్రత్యేక డ్రైవ్ రోజూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ సీపీ కార్యాలయంలో మీటింగ్‌కు హాజరై తన కార్యాలయానికి వెళ్తున్న డీసీపీ చ్కెతన్య.




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

సెల్‌ఫోన్ చోరీ చేసి పారిపోతున్న ఇద్దరు దొంగలను గుర్తించిన డీసీపీ చ్కెతన్య.. సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించిన డీసీపీ చ్కెతన్య, అతని గన్‌మెన్. డీసీపీ చ్కెతన్యపై కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించిన దొంగలు. పారిపోతున్న సెల్‌ఫోన్ దొంగలపై కాల్పులుజరిపిన డీసీపీ చ్కెతన్య.. డీసీపీ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు, నాంపల్లి ఆస్పత్రికి తరలింపు.

## కర్నూలు బస్సు ప్రమాదం మరవక ముందే మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు ప్రమాదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

పెద్ద అంబర్ పేట్ వద్ద ఓ ఆర్ ఆర్. నుంచి కిందకు బోల్తా పడిన న్యూగో ఎలక్ట్రికల్ బస్సు బస్సులో ఉన్న 20 మందికి పైగా ప్రయాణికులు.. పలువురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తున్న న్యూగో ఎలక్ట్రికల్ బస్సుకు ప్రమాదం

## గన్ కల్చర్ పోషించే యూపీ, బీహార్ లాంటి బీజేపీ



హైదరాబాద్ న్యూస్ అక్టోబర్ 25

రాష్ట్రాలను చూస్తున్నాం. డ్రగ్స్ కల్చర్ పెంచి పోషించిన బిఆర్ఎస్ పాలనని చూసాం. కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో చైన్ స్నాచింగ్ చేసే వాడైనా సెల్ ఫోన్స్ స్నాచింగ్ చేసే వాడైనా. డ్రగ్స్ సరఫరా చేసేవాడైనా.. అలవాటు మానుకోవాలిలేదా రాష్ట్రం వదిలి పారిపోవాలి. ఇక్కడ గన్ కల్చర్ కాదు..గన్ పడితే ఎవ్వడిదైనా గంటల్లో బెండు తీసే కల్చర్ మాత్రమే నడుస్తుంది..

ఇదే ఏ revanth_anumula కల్చర్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి నేరాలను నిర్మూలిస్తున్న రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలుపుతున్న తెలంగాణ పోలీసులకు సెల్యూట్..

## ఢిల్లీలో భారీగా డ్రగ్స్ పట్టివేత




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

రూ.108 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్.. 26 మంది విదేశీయులను అరెస్ట్ చేసిన డీఆర్ఐ.. 7.9 కిలోల కొకైన్, 1.8 కిలోల హెరాయిన్, 16.27 కిలోల ఆంఫెటమైన్ స్వాధీనం

## హైదరాబాద్ బస్సులపై ఆర్టీఏ అధికారుల కొరడా




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

నేటి నుంచి హైదరాబాద్‌లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పాటించని..ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలపై చర్యలు 6 ప్రత్యేక టీమ్‌లతో తనిఖీలు చేపట్టనున్న అధికారులు

## ముస్లిం గుర్తింపును స్వీకరిస్తా : మాందానీ

న్యూయార్క్ : తన ముస్లిం గుర్తింపును బహిరంగంగా స్వీకరిస్తానని న్యూయార్క్ మేయర్ పదవికి డెమొక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జోహ్రాన్ మాందానీ స్పష్టం చేశారు. తాను జాత్యాహంకారినంటూ మాజీ గవర్నర్ ఆండ్రూ కెయోమో, ఆయన మిత్రులు తనపై చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. బ్రాంక్స్ మసీదు వెలుపల గుమిగూడిన మద్దతుదారులు, ఇమాంలు, కమ్యూనిటీ నేతలను ఉద్దేశించి మాందానీ ప్రసంగించారు. ఉగ్రవాదుల దాడి తర్వాత న్యూయార్క్‌లోని ముస్లింలు భయం, అవమానంతో ఎలా జీవిస్తున్నారో వివరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. 'సెప్టెంబర్ 11 దాడి తర్వాత ముసుగు ధరించి కనబడడం సురక్షితం కాదని భావించినందునే మా బంధువు సబ్‌వేలో ప్రయాణించడమే మానివేసింది' అని ఆయన కన్నీటిపర్యంతమవుతూ చెప్పారు.

## మద్యం దరఖాస్తుల గడువు పెంపుపై తీర్పు సోమవారానికి రిజర్వ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 25

ఆశించిన స్థాయిలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు రాకపోవడంతో గడువు పెంచిన తెలంగాణ ప్రభుత్వం దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పలువురు మద్యం వ్యాపారులు.